
# ట్రావెలర్స్ బంగళా

తుమ్మలపల్లి నరసింహమూర్తి





సముద్రం విశాన్ని హోరు పెటుతోంది

బంగళాలో గబ్బిలాలు అన్యాయానికి ప్రతీకలుగా పిలిచాయి మల్లన్నబాధ సకీంతోవుల్లో సన్నగా ధ్వనిస్తోంది. ఎల్లి ఆవేదన తీరంఅంతా చీకటై వ్యాపించింది కాని సత్యం ఎవరిక్కావాలి? ఎల్లి-మల్లన్నలు ఏమైతే ఎవరిక్కావాలి?

అధికారదర్పం, అహంకారంలోని కళ్ళెం దాగింటే ఏ ట్రావెలర్స్ బంగళా అయినా జరిగిందానికి సాక్ష్యం ఇస్తుంది

'ఎల్లీ .'

ఏడేళ్ళపిల్ల అయ్య అరుపులోని కాఠిన్యానికి అదిరి పోయింది

బిక్క మొగంతో గుడ్లప్పగించి చూసింది కంఠం కాఠిన్యాన్ని దిగమింగింది.

"దిగమ్మా ఎల్లీ ఇంకెప్పుడూ ఆ మంచం ఎక్కకు"

ఏంవయ్యా-అట్టా కాకేలావ్ అమాయకంగా అడిగింది ఎల్లి.

ఆ పరుపు సువ్వంటుకోకూడదమ్మా, దాంటో ఎన్నో పాపాలుండాయి . ? ' ఇంకేంటో చెప్పాడు.

అర్థం కాకపోయినా అయ్య కోప్పడతా డని తలూపింది ఎల్లి.

మల్లన్న చాలరోజులు ఆలోచించాడు పెద్ద పెద్దోళ్ళ ట్రావెలర్స్ బంగళాల్లోచేసే పాపాలన్నీ వాడికి తెలుసు. తనచేత్తో ఎన్నోసార్లు దొరల మందులోకి సోడాలందించాడు. వాళ్ళ మత్తుగ వాగి కూసే కూతలకి వాడి చెవులు అలవాటుపడి పోయాయి. గొప్పోళ్ళు రహస్యంగా పాపాలుచెయ్యటానికే రహదారి బంగళాలు కట్టారని వాడికితెలిసిన పచ్చి నిజం. అధికారులతో గూడికట్టిన పాపాలు వికటాట్టహాసం చేసేది అక్కడే. కిరాయి ఆడవాళ్ళతో వాళ్ళ వరసాలు " ధర పిదపు బుద్ధులు అనుకునేవాడు. వాడి వ్రెరిబుర్ర ఎన్నో ఆలోచించేది. వాళ్ళ విశానానికి గుబురు మీసాల దాటున ఎన్నోసార్లు నవ్వుకున్నాడు ఆ అజ్ఞాని.

ఎల్లి భూమ్మీన పడేసి సబ్బి సచ్చిపోయింది బిత్తో కాపురం చేసిన ఊరూ ఉద్యోగం వదిలేసి ఈ బంగళాలో ఉద్యోగానికి వచ్చాడు తను

ఎల్లికి అన్నీ తనే. ఈ ప్రపంచాన్ని లెక్కచెయ్యకుండా నిద్రపోతున్న ఎల్లివంక చూసాడు నిద్దట్లో సన్నగా నవ్వుతోంది ఎల్లి.

నిటిఎల్లి ... అవసరంగా నిన్నరిసానమ్మా ఆ రోజు నీకేంతెలుసుద్ది ఆ పరుపుల్లో. మంచాల్లో గొప్పోళ్ళ పరువు దాసుకుండారమ్మా. నిలవున్న పరువు పరుపుల్లో కుళ్ళి పురుగులుట్టిందమ్మా. అందుకే ఏదో అరిసాను . ఒద్దుతల్లీ నువ్వొదఒద్దు నిన్నేదకైనా పంపేత్తాను తల్లీ అందంగా వుండే ఈడదుండేది దయ్యాలమ్మా అటి అయిషలు నాతలు నీ సెయినే పడకూడదమ్మా" ఎల్లి చిరుబుగల్నిచిన్నగా తాకాడు.

తెలారగానే పొరుగూరి చెల్లెలింటికి ఎల్లిని పంపేసాడు తను రోజూ ఓసారెళ్ళి చూసొస్తుంటాడు.

ఎల్లిని ఎప్పుడైనా తీసుకొచ్చినా పొద్దూకేసరికి పంపేసేవాడు

ఈ పదేళ్ళ ఎల్లిని ఆ వాతావరణానికి దూరంగానే పెంచాడు

ఎల్లికి మనువు సెయ్యాలనుకున్నాడు. ఎల్లినిచూసుకునేందుకు ఆ రోజు పట్నంనుంచి కుర్రోడు వస్తున్నాడు. ఎల్లినిమాత్రంపొద్దున్నే తీసుకొచ్చాడు. చెల్లెలు సాయంత్రానికల్లా వస్తానంది

'ఇంకా ఎందుకు రాలేదో - తానేమో టేషనుకెల్లాలి ' పొద్దూకుతోంది... రొలుకాలిన పిల్లిలాయింట్లోకి వాకిట్లోకి తిరుగుతున్నాడు. రైలొచ్చేవేళయింది. తనెళ్ళకపోతే ఆ కుర్రోడేమను కుంటాడో .."

'ఎల్లమ్మా ..'

'సూడమ్మా ... నే టేషనికి ఎల్తొత్తానమ్మా అత్తమ్మ యిప్పుడో కాసింత సేపట్లోనో వచ్చేత్తది. నువ్వు సాన జాగత్త వుండమ్మా. తలుపేసుకొని ఇంటోనే వుండు. ఎలా సెప్పాలో తెలిటంలేదమ్మా. బంగళాకో అయ్యలు దిగిండారు. అరికి కావల్సినయ్యన్నీ యిచ్చేసినాను. ఇంక నువ్వు జాగ్రత్తమా..."

ఇంకేంచెప్పాలో తెలీక సిగ్గు నమిలాడు. రాబోయే పెళ్ళికొడుకుని తలుచుకుని ఎల్లి సిగ్గు పడుతూ తలొంచుకుంది. అయ్య అక్కడేతటపడుతూండటం చూసింది

'పోయిరా అయ్యా-నాకే బియంలేదు తలుపేసుకునే వుంటాను,"

ఒకటికి పదిసార్లు జాగ్రత్త చెప్పి మల్లన్న వెళ్ళాడు.

ఎల్లి తలుపుదగ్గరగా వేసుకుని లోపలకూచుంది. బంగళాలోనుంచి పక పకలు పికపికలు వినపడుతున్నాయి మధ్య మధ్యన పిచ్చిపాటలు బిగరగా అరుపులు.

'ఈళ్ళంతా గొప్పోళ్ళు గందా ఇట్టా అసయ్యంగా ఎందుకుంటారో' అనుకుంది.

'మల్లన్నా..."

బయట ఎవరిదో పిలుపు తాను మాట్లాడలేదు.

రేయ్ మల్లన్నా... ఏం చేస్తున్నావురా లోపల?' కంఠం తలుపుకు దగ్గరయింది. ఎల్లికి భయం వేసింది

అయ్య లేడండి

తలుపు కిర్రుమంది ఎల్లి తడబడుతూ లేచుంది.

నువ్వెవరు . అధికారం ధ్వనించింది

'మల్లన్న మా అయ్యండి

చిన్నగా నవ్వుతూ సన్నగా ఆ ఆకారం చూసింది. అమ్మయ్యో' అంటూ గాలి పీల్చింది ఎల్లి. తలుపు గడేసి అద్దంముక్క తీసుకుని ముంగురులు సర్దుకుంది తనుకోసానికి తనవే మొద్దొచ్చింది

'అయ్యోంచ్చే ఏల అయింది అయ్యకు ఎట్టాగుంటాడో, పట్నంలో ఉద్దోగం సేత్తన్నాడంట. ఎర్రగా అందంగా వుండాడని అయ్య అత్తమ్మతో సెప్పాడు ..' తన ఆలోచనకి తనకే సిగ్గేసింది ఒళ్ళంతా తలపులు పులకించాయి. ఆ కోలావుంది. ఒళ్ళొకసారి విరుచుకుంది.

బయట అడుగుల చప్పుడయ్యింది.

(మిగతా 48 వ పేజీలో)

# విద్య యొసగును ........?

'విద్య యొసంగును వినయంబు ..' అని భర్తృహరి సుభాషితాలు చదువుతూ కాబోలు విద్య వచ్చిన వాళ్ళందరు చాల వినయంగా వుండాలి వుంటారు కాబోలు అనుకుంటాం. మరి విద్యరాని వాళ్ళమాటో అంటే, వాళ్ళకి వినయం లేదనా? అసలు వినయం విద్యతోనే వస్తుందా? లేకపోతే రాదా ? అంటే చెప్పలేం

వినయంమాట దేముడెరుగుగాని కొందరు అయినదానికి, కానిదానికి విపరీతంగా గర్వపడి పోతుంటారు. కొందరు దేన్ని చూసుకుని గర్వపడుతున్నారోకూడ చెప్పలేం.


కాలేజీలో చదువుకుంటున్న అమ్మాయి తనకి గర్వం అనుకుంటారని భయపడి తనకు తెలుసున్న హైస్కూల్ అమ్మాయిని పలకరించింది బాగున్నావా?' అని దానికాపిల్ల స్టైయిల్‌గా తల తిప్పి. పలుకే బంగారమా అన్నట్లు. కనీసం చిరునవ్వైనా నవ్వకుండ అక్కడినుండి వెళ్ళి పోయింది జడవూపుకుంటూ. ఈ కాలేజి అమ్మాయి తెల్లముఖంవేసి ఇంటికి పరుగెత్తి అమ్మతో . "నేను పలుకరించినా మాట్లాడలేదమ్మా. అదే నేనయితే కాలేజీలో చదువుతున్నదని కళ్ళు నెత్తి మీదకొచ్చాయి అంటారు' అని వాపోయింది.

'ఫలానా సినిమాతారకి బోలెడు గర్వం- మొన్నమొన్న తిరుపతి వెళ్ళినప్పుడు అద్రుష్టవశాత్తు ఎదురైనప్పుడు కన్పించకుండ పక్కకి తప్పుకుంటూ. వాళ్ళింటికి వెళ్ళితే రెండు నిమిషాలు కూర్చుని తనకేదో షూటింగ్ వుందంటూ వెళ్ళి పోయింది డబ్బుతో కళ్ళు నెత్తిమీద కొస్తే సరి . అని లెక్చరు దంచేస్తున్నాపిడ ఆఫీసరు భార్యనని మిడిసి పడే ఇల్లాలుగాని నాకే గదా డబ్బుందని విర్రవీగే శ్రీరత్నమే అయితే తన క్రిందవారి దగ్గర తనెంత పోజుపెట్టేది ఎంత గర్వంగా వుండేది మర్చిపోయిసినిమాతారలకి వాళ్ళకి. వీళ్ళకి గర్వమని తెగ ఆడిపోసు కుంటుంది. నిజమే మరి మామూలు మనుష్యులం మనకే ఇంతలేని గర్వం వుంటే సంఘంలోపేరు డబ్బు తెచ్చుకున్న సినిమా తారలకిగాని, ఏయితర కళాకారునికిగాని గర్వం వుండనుకుంటే ఎలా మరి!

ఇంకా కొందర్ని చూస్తుంటే విద్యతోనే వినయం వచ్చినడిపోదు. చదువుకి, సంస్కారానికి చాల తేడా వున్నదనిపిస్తుంది.

ఒకమ్మాయికి చదువయిన వెంటనే ఉద్యోగం వచ్చేసరికి మిగిలినవాళ్ళంతా చీమల్లా. దోమల్లా కన్పించసాగేరులావుంది. తనతో చదువుకున్న వాళ్ళు. ఒకప్పుడు తన స్నేహితులు కన్పించినా 'ఏమిటోయ్,నేను ఉద్యోగం చేస్తున్నానుతెలుసా? అన్నట్లు చూసి వెళ్ళిపోవటమో, ఒకవేళ ఖర్మం చాలక మాట్లాడినా తనో సంపాదనాపరురాలనని నిముష నిముషానికీ గుర్తు చేస్తున్నట్లు 'మీకేమోయ్ అదృష్టవంతులు తిని కూర్చొనటమేగా పని! నా కయితే మా ఆఫీసరు శెలవ ఇవ్వడు... నన్ను ఇంట్లో కూర్చోబెట్టి మేపేవాళ్ళుంటే బావుండును. (నిజానికామ్మాయికి ఉద్యోగం చేస్తేనే జరగదన్న స్థితిలో ఏం కాదు.)

నిన్న మా ఆఫీసులో ఏం జరిగిందను




కున్నావు ." అని ఒకటే ఘోష. ఎదుట వాళ్ళకి తలనొప్పెట్టి, 'చాల్లే తల్లి వెళ్ళిరా . . నువ్వు ... నీ ఆఫీసు కట్టకట్టుకుని గంగలో కలవండి ... నీలాటి వాళ్ళు మాట్లాడకుంటేనే మహాభాగ్యం ... ఎందుకు కదిపేమురా ఈ కంపుని ..." అని మనస్సులో తిట్టుకోవటంకూడ జరుగుతుంది

కొందరు ఆడవాళ్ళలో పెరిగిపోతున్న గర్వం చూస్తుంటే ఒళ్ళు మండినా, ఒక్కొక్కసారి జాలేస్తుంది

హైస్కూల్ చదువులతోనే ఆకాశమంటుకున్నాం అని మిడిసిపడే అమ్మాయిలకి కాలేజికి వెళ్ళేసరికి ఆకాశంపైన శూన్యంలో అందరికి ఎత్తుగా వున్నామనిపిస్తుంది సరే అదృష్టం బావుండి యూనివర్సిటీకి వెళ్ళితే చంద్రమండలమో, మరే మండలానికో చేరిపోయాం, ఇంక క్రింద వాళ్ళతో పనేమిటి అనుకునే సోదరీమణులున్నారు

ఉద్యోగగర్వం వరకు వస్తే పట్టలేక, వివాహ జీవితంలో నేనే గదా అడుగు పెట్టాలన్న అహంభావంతో పెళ్ళికాని తన తోటి వారిని చూస్తేనో, పెళ్ళయి తనకంటే తక్కువ జీవితం గడుపుతున్న వాళ్ళని చూస్తేనో విపరీతంగా జాలి పడిపోతుంటారు అర్థంలేకుండా.

భర్త ఆఫీసరయితే పట్టలేం కొందర్ని ... ప్రతి మాటకు 'మావారు.. ఆయన..." అంటూ ప్రతి క్షణం వారి స్తోత్రం చేస్తూ వారి ఉద్యోగం. వారి హోదా ... తన పిల్లలు తుమ్మిన దగ్గర నుండి వరసగా ఏకరవు పెడుతూ వుంటారు. వచ్చినవాళ్ళు ఆగోల భరించలేక. 'వస్తామండీ' అని లేచినా వాళ్ళని గుమ్మంవరకు సాగనంపి. మాబాబూ .. "అంటూ ఇంకనోదిచెప్తూనేవుంటారు.

ఆ బాపతు యిల్లాలే ఏ మధ్యతరగతి కుటుంబం వాళ్ళింటికో వచ్చిందనుకోండి. 'ఇప్పుడు ఇంత మంది ఇంట్లో యెట్లా వున్నారండీ మాకు తెలుసున్న వాళ్ళింటికెళితే ఖాళీగా వున్నది ఎన్నైనా రూములు అద్దె ... అంతే ! నాకయితే ఈ ఇదేం ఊపిరాడటంలేదు. ... మీరింకా కట్టెలపొయ్యి మీదేనా వంట? ..నాకయితే అసలు పొగ పడదు బాబూ..." అంటూ ఉపన్యాసం యిస్తుంది తను పుట్టడమే గ్యాస్ స్టౌవ్‌లో పుట్టినట్లు. కట్టెల పొయ్యి ఎరగనట్లు మాట్లాడేస్తుంటారు. వీటి .

సలహాలివ్వటం తప్పులేదుగాని, ఆ సలహాలతోనే ఎదుటివారిని కించపరుస్తూ, తమగొప్ప వ్యక్తపరుస్తుంటే భరించలేం మరి మనం మనుషులమే కదా

కొందరు ఆఫీసర్ల భార్యలయినా లక్షాధికారుల భార్యలయినా గర్వపడని స్త్రీలని, బాగా చదువుకుని పెద్ద పెద్ద డిగ్రీలు సంపాదించి, స్వయంగా మంచి ఉద్యోగాలు చేస్తూకూడ అందరితో కలుపుగోలుతనంగా, తామింత గొప్పవారమని మర్చిపోయే సోదరీమణులని చూస్తుంటే "అన్నీ ఉన్న ఆకు" అనే సామెత గుర్తుకు వస్తుంది.

ఈ కాలంలో గర్వం ఎవరికుండదంటే చెప్పలేం మరి కొందరికి డబ్బున్నా లేకపోయినా, కొందరు అందంగా వున్నామని, మరికొందరికి అందం లేకపోవటంకూడ గొప్పేనని. చదువుందని, హోదా లేదని ఇట్లా ఒకటున్నదని మరొకటి లేదని గర్వపడుతుంటారు అదొక రకమయిన జాడ్యం .. ఎవరికివాళ్లు క్షణం ఆలోచించుకుంటే ఎదుటివారు నవ్వే అవకాశాలున్నాయి మరి

అందుకే 'విద్య యొసగును వినయంబు అంటే ఈ రోజుల్లో నాబోటి సామాన్యురాలికి నమ్మశక్యం గావడంలేదుమరి

— జి. వి. సాయికుమారి

## ట్రావెలర్స్ బంగళా

(8 వ పేజీ తరువాయి)

'అయ్యొచ్చాడు ..' గడియ తీసింది

అధికారం అమాంతం దీపంఆర్పింది మత్తుగా వున్న ఆకారాలు తన్నొత్తిపట్టాయి. ఎల్లి విడిపించుకునేందుకు వ్యర్థ ప్రయత్నం చేసింది. ఆరూపాయి తన్ను మోసగిస్తున్నాయి బంగళాలో అహంకారం వెకిలిగా ఇకిలిస్తోంది

తన్ని పరుపుమీద పడుకోబెట్టారు. అయ్యామ పరుపుమీద ఒక్కటి చరిచింది.

పాపాల పరుపు పక్కున నవ్వింది

సముద్రం దూరంగా మూలుగుతోంది.

గాలి కన్నీరు తుడుచుకుంటూ వెళ్ళిపోయింది.

ఆ పాపాన్ని చూడలేక వెలుగు కళ్ళు మూసుకుంది.

★